క్లుప్తంగా

## రెండోరోజు కొనసాగిన ఎన్‌క్వాస్ పరిశీలన



వెల్‌నెస్ సెంటర్ సిబ్బందితో ఎన్‌క్వాస్ బృందం, డీఎంహెచ్‌ఓ శిరీష

సుజాతనగర్: ఎన్‌క్వాస్ (నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ స్టాండర్డ్స్) పరిశీలనలో భాగంగా రెండో రోజు బుధవారం పాత అంజనాపురం, సింగభూపాలెం గ్రామాల్లోని హెల్త్ వెల్‌నెస్ సెంటర్లను అధికారులు పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాలకు వస్తున్న రోగుల సంఖ్య, కేంద్రాల పరిశుభ్రత, గర్భిణులు, చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బృందం సభ్యులు డాక్టర్ సంతోష్, వసంత్, డీఎంహెచ్‌ఓ డాక్టర్ జేవీఎల్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే



మంత్రి తుమ్మలకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, వెంకటరెడ్డి

జూలూరుపాడు: రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆయన స్వగ్రామం గండుగలపల్లిలో బుధవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్, మాలోత్ మంగీలాల్‌నాయక్, దుద్దుకూరి మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

## అక్షింతలు పంపిణీ



అనంతారంలో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

జూలూరుపాడు: అయోధ్య రాముడి అక్షింతలకు ధర్మజాగరణ సభ్యులు, రామ భక్తుల ఆధ్వర్యంలో బుధవారం అనంతారం, కొమ్ముగూడెం, వెనకతండా గ్రామాల్లో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి అక్షింతలను పంపిణీ చేశారు.

## ఎమ్మెల్యేకు సన్మానం



ఎమ్మెల్యే కనకయ్యను సన్మానిస్తున్న దృశ్యం

టేకులపల్లి: మండల కేంద్రంలోని బేతంపూడి సొసైటీ కార్యాలయాన్ని డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సీఈఓ రెహమాన్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వారు శాలువా కప్పి సన్మానించారు. సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ‘పెయింటింగ్’ యూనియన్ నూతన కమిటీ

కొత్తగూడెంటౌన్: పెయింటింగ్ అసోసియేషన్‌కు జరిగిన ఎన్నికల్లో రాజుగారి దిలీప్‌కుమార్ యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కొత్తగూడెం కూలీలైన్‌లోని బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ ఆల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం పెయింటింగ్ అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి జిల్లా అధ్యక్షుడు గాజుల రాంచందర్, బండ్ల కృష్ణ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. కార్మికులు మొత్తం 325 మంది ఉండగా అందులో నలుగురు అధ్యక్ష పదవీ కోసం పోటీ పడ్డారు. ఉదయం 8 గంటల నుంచి సాయంకాలం వరకు జరిగిన పోటీల్లో 211 మంది పెయింటింగ్ కార్మికులు ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. పోటీలో నలుగురు పెయింటింగ్ కార్మికులు ఉండగా వారిలో రాజుగారి దిలీప్‌కుమార్ ఎనిమిది ఓట్లతో అధ్యక్షుడిగా గెలుపొందారు. కార్యక్రమంలో నరసాపురం నాగేందర్, పరిమళ నరసయ్య, వేమూరి నరసయ్య, సందెల దుర్గారావు, ఎస్‌కే యాకూబ్, దాసరి శ్రీను, రుద్రయ్య, చిట్టిబాబు, రాజు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అందుకునేలా..

ప్రజాపాలన గ్రామసభల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

జూలూరుపాడు: ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగానే ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ తెలిపారు. మండలంలోని పడమటనర్సాపురం, జూలూరుపాడు గ్రామాల్లో బుధవారం నిర్వహించిన అభయహస్తం ప్రజాపాలన గ్రామసభలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కాగా, పడమటనర్సాపురం గ్రామసభకు ఏర్పాట్లు చేయకపోవడంతో అధికారుల తీరుపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్ర నాయకులు చిలుకూరి రమేష్, తెలంగాణ ఉద్యమకారులు వేల్పుల నరసింహారావు, దాసరి నాగయ్య ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. బొర్రా రాజశేఖర్, లేళ్ల వెంకటరెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్‌ఐ పురుషోత్తం పాల్గొన్నారు.

**నిబంధనల కొర్రీ**

సూపర్‌బజార్(కొత్తగూడెం): ప్రజాపాలనలో దరఖాస్తుతోపాటు ఆధార్, రేషన్‌కార్డు జీరాక్స్‌లు మాత్రమే జత చేయాలని, పాస్‌పోర్ట్ సైజు ఫొటో దరఖాస్తుకు అంటించాలని నిబంధన ఉంది. కానీ, కొందరు మరికొన్ని నిబంధనలు విధిస్తూ ప్రజలను ఆవేదనకు గురిచేస్తున్నారు. పాతకొత్తగూడెం తెలంగాణ స్కూల్ వద్ద బుధవారం నిర్వహించిన ప్రజాపాలన సభలో అక్కడి ఇన్‌చార్జ్ మహిళా అధికారి ప్రవర్తించిన తీరు దీనికి నిదర్శనంగా పేర్కొనవచ్చు. ఆరు గ్యారెంటీల్లో వృద్ధాప్య పింఛన్ కోసం దరఖాస్తులో టిక్ చేసి, ఆధార్, రేషన్‌కార్డు జీరాక్స్‌లను జతచేయడంతో పాటు ఓటరు ఐడీ కార్డు పెట్టాలని కండీషన్ పెట్టడంతో వివాదం ప్రారంభమైంది. చివరికి అదనపు కలెక్టర్ రాంబాబు దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లగా ఆయన జోక్యంతో దరఖాస్తును స్వీకరించి సదరు మహిళా అధికారి రశీదు ఇవ్వడం విశేషం.

**రశీదు ఇవ్వాలి..**

పాల్వంచరూరల్: ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ రశీదు కచ్చితంగా ఇవ్వాలని జెడ్పీసీఈఓ విద్యాలత అధికారులను ఆదేశించారు. మండలంలోని నాగారం, జగన్నాథపురం గ్రామాల్లో జెడ్పీసీఈఓ, ఉల్వనూరులో డీపీఓ రమాకాంత్ గ్రామసభలను పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ అప్పారావు, ఏపీఓ పి.రంగా, ఏఈ నీలావతి, ఎంపీఓ నారాయణ, దేవదాసు పాల్గొన్నారు.

**1,966 దరఖాస్తులు..**

కొత్తగూడెంరూరల్: మండలంలోని ఎదురుగడ్డ, వేపలగడ్డ, రేగళ్ల, సీతారాంపురం, అనిశెట్టిపల్లి పంచాయతీల్లో జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో 1,966 దరఖాస్తులు వచ్చాయి. గత నెల 28 నుంచి ఇప్పటి వరకు మొత్తం 8,154 దరఖాస్తులు వచ్చాయి.

**టేకులపల్లిలో..**

టేకులపల్లి: మండలంలో బుధవారం గొల్లపల్లి, కొత్తతండా (పి), బేతంపూడి, గంగారం, బద్దుతండా, కోయగూడెం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించగా ప్రజలు దరఖాస్తులు అందించారు. సర్పంచ్‌లు శంకర్, భూక్య లక్ష్మి, బాబు, సమ్మయ్య, భూక్య చిన్ని, పూనెం ఉమ పాల్గొన్నారు.

**ఇల్లెందులోని వార్డుల్లో..**

ఇల్లెందు: పట్టణంలోని 10, 11, 12 వార్డుల్లో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజలు దరఖాస్తులు అందించారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్‌లు శ్రీనివాస్, అనిత, రవి, కమిషనర్ నవీన్, మేనేజర్ అంకుషావలి, శ్రీనివాసరెడ్డి, ఆర్‌ఐ శ్రీనివాస్, ఏఈ శంకర్ పాల్గొన్నారు. కాగా, గురువారం 13, 14, 15 వార్డుల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మడుగు సాంబమూర్తి తెలిపారు.

**సుజాతనగర్‌లో..**

సుజాతనగర్: మండలంలో బుధవారం సుజాతనగర్, సర్వారం, సింగభూపాలెం గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించగా మొత్తం 1,115 దరఖాస్తులు అందినట్లు డీఎల్‌పీఓ రాజీవ్‌కుమార్, ప్రత్యేకాధికారి త్రినాథ్‌బాబు తెలిపారు.

**ఇల్లెందు మండలంలో..**

ఇల్లెందురూరల్: మండలంలోని మామిడిగుండాల, పోలారం గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు బుధవారం నిర్వహించగా 1,578 మంది దరఖాస్తు చేసుకున్నారు.



చుంచుపల్లి: ప్రశాంతినగర్ గ్రామసభలో దరఖాస్తులు స్వీకరిస్తున్న జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు



జూలూరుపాడు: గ్రామసభలో దరఖాస్తు స్వీకరిస్తున్న వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



పాల్వంచరూరల్: సూచనలిస్తున్న జెడ్పీసీఈఓ



కొత్తగూడెంఅర్బన్: వార్డు సభలో సిబ్బందికి సూచనలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సీతాలక్ష్మి



ఇల్లెందు: వినతిపత్రం స్వీకరిస్తున్న చైర్మన్ డీవీ



సుజాతనగర్: గ్రామసభను పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ



టేకులపల్లి: దరఖాస్తులు ఇస్తున్న ప్రజలు

## నేడు గ్రామసభలు

ఇల్లెందురూరల్: మండలంలోని కొమ్ముగూడెం, చల్లసముద్రం, బొజ్జాయిగూడెం, సుదిమళ్ల గ్రామాల్లో గురువారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ బాలరాజు బుధవారం తెలిపారు. పోలారం, మామిడిగుండాల లోనూ గ్రామసభలు గురువారం కూడా కొనసాగిస్తామని తెలిపారు.

**సుజాతనగర్‌లో..**

సుజాతనగర్: ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో భాగంగా సుజాతనగర్, రాఘవాపురం, నాయకులగూడెం గ్రామాల్లో గురువారం గ్రామసభలు జరుగుతాయని మండల అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలంలో గురువారం రేగళ్ల, సీతారాంపురం, అనిశెట్టిపల్లి, లాల్‌తండా, రేగళ్లపాడు తండాలో ప్రజాపాలన గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీఓ రమేశ్ తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో మహాపడిపూజ

ఇల్లెందురూరల్: మండలంలోని 21 పిట్ ఏరియాలో అయ్యప్ప మాలధారులు బుధవారం మహాపడి పూజ నిర్వహించారు. మాలధారులతోపాటు సాధారణ ప్రజలు ఆలపించిన గీతాలు అలరించాయి.

## వృద్ధురాలి మృతికి ఎమ్మెల్యే సంతాపం

జూలూరుపాడు: మండల కేంద్రానికి చెందిన కావూరి వెంకటనర్సమ్మ (93) బుధవారం మృతి చెందగా వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. బొర్రా రాజశేఖర్, లేళ్ల వెంకటరెడ్డి, మాలోత్ మంగీలాల్‌నాయక్, దుద్దుకూరి మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్లు ఆవిష్కరణ

పాల్వంచ: పాల్వంచ రిటైర్డ్ ఎంప్లాయిస్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని బుధవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ ఎ.స్వామి ఆవిష్కరించారు. కార్యక్రమంలో చింతోజు బ్రహ్మారావు, సెక్రటరీ ఖాన్, కన్నయ్య, జానీమియా, మురళీ, సుందర్‌రావు, కోటయ్య, లక్ష్మయ్య, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలధారుల ఇరుముడి

పాల్వంచరూరల్: మండలంలోని పాండురంగాపురంతండాలోని ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం అయ్యప్ప మాలధారులు సామూహికంగా ఇరుముడి కట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, భరత్, నాగిరెడ్డి, పిట్టల రామారావు, గండు భరత్, సోమా వెంకట్‌రెడ్డి, కొటా వెంట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాలినడకన భద్రాచలానికి..



రామాలయంలో డాక్టర్ బీఎస్ రావు

పాల్వంచరూరల్: 35 కిలోమీటర్లు కాలినడకన వెళ్లి భద్రాచలం సీతారామచంద్రస్వామిని దర్శించుకున్నాడు ఓ వైద్యుడు. మండలంలోని లక్ష్మీదేవిపల్లిలో నివాసముంటున్న ఈఎన్‌టీ స్పెషలిస్ట్ బీఎస్ రావు బుధవారం పాల్వంచ నుంచి భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి ఆలయానికి కాలినడకన వెళ్లి స్వామి వారిని దర్శించుకుని తిరిగి వచ్చారు.

## కార్మికులను ఆదుకోవాలని వినతి

ఇల్లెందు: మున్సిపల్ కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు అందడం లేదని, 13 నెలలుగా ఎరియర్స్ బకాయిలు విడుదల చేయలేదని తక్షణం కార్మికుల సమస్యలు పరిష్కరించి ఆదుకోవాలని ఇఫ్టూ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు యాకూబ్‌షావలి కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలను జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. తొలుత పూల మొక్క అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యాకూబ్‌షావలి మాట్లాడుతూ కార్మికులు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయంలో చొరవ చూపాలని కోరారు. కార్మికులు సమ్మెలోకి వెళ్లక ముందే సమస్యలను పరిష్కరించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయిని కృష్ణ, సంధ్య, ఉమ, ఎల్లాబాయి, లక్ష్మి మీనా, సుజాత, రాజేశ్వరి పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి



వినతిపత్రం ఇస్తున్న విజయలక్ష్మి తదితరులు

పాల్వంచ: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం నాలుగు నెలల బకాయిలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి కోరారు. బుధవారం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో వినతి పత్రం అందించి మాట్లాడారు. కోడిగుడ్డుకు ప్రభుత్వం రూ.5 మాత్రమే ఇస్తోందని, కానీ, పట్టణాల్లో రూ.7, ఏజెన్సీలో రూ.8 చొప్పున కొని పెడుతుండటంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తమకు ధర పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కె.అరుణ, రమణమ్మ, శ్రీలత, ధనలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యావిధానంలో అనేక లోపాలు

పాల్వంచ: కొత్త విధానాల పేరుతో పాత సంస్కృతికి స్వస్తి పలుకుతున్న కేంద్ర ప్రభుత్వ తీరు అభ్యంతరకరమని, కొత్త విద్యా విధానాన్ని విద్యార్థి లోకం తిప్పికొట్టాలని ఏఐఎస్‌ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యు.హరీశ్ అన్నారు. బుధవారం స్థానిక శ్రీ చైతన్య కళాశాలలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అజిత్ అధ్యక్షతన సదస్సు నిర్వహించగా హరీశ్ మాట్లాడారు. ప్రభుత్వాలు ప్రవేశపెట్టే విద్యావిధానాలు విద్యార్థుల భవిష్యత్‌ను నిర్దేశించే విధంగా ఉండాలని, కాళ్లకు సంకెళ్లు వేసినట్లు ఉండొద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో మోట రాజు, కల్యాణ్, వంశీ, కృష్ణ, లక్ష్మి, ప్రియాంక, రమ్య, శేఖర్, రవి, శ్రీను, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హరీశ్

## గిరిజనులకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న రాజు

జూలూరుపాడు: ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం మేడపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజనులకు బుధవారం జేపీఆర్ ఫౌండేషన్ ట్రస్ట్ నిర్వాహకుడు ఇడుపుల రాజు దుప్పట్లు పంపిణీ చేసి, మాట్లాడారు. క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా 100 ఆదివాసీ గిరిజన కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశామని చెప్పారు. పేదలకు సాయం చేయడంలో ఎంతో తృప్తి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ధరావత్ జయరాం, కల్తీ పవన్ గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

# చలికాలంలో వ్యాధుల బెడద

సుజాతనగర్: మానవ మనుగడకు ప్రకృతి సంపదతో పాటు పశుసంపద కూడా చాలా ముఖ్యం. ప్రత్యక్షంగా, పరోక్షంగా మూగజీవాలు ఎన్నో విధాలుగా మేలు చేకూరుస్తాయి. కాలానికి అనుగుణంగా మనుషులు ఆరోగ్యంపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారో.. పశువుల విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పశువులకు తుమ్ములు రావడం, కళ్లు, ముక్కు నుంచి నీరు కారడం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. వీటితో పాటు శ్వాస కోశ ఇబ్బందులు ఎదురవుతాయి. పశువులు వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండటంతో పాటు, వైద్యుల సూచనలు పాటించాలని పశువైద్యాధికారులు స్పష్టం చేస్తున్నారు.

**పది రోజుల్లోనే మత్యువాత..**

మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని రైతులకు 9,700 గొర్రెలు, 4,500 మేకలు ఉన్నాయి. ప్రస్తుతం చలి తీవ్రత కూడా ఎక్కువగానే ఉంటోంది. ఈ నేపథ్యంలో గొర్రెలు, మేకలకు గాలికుంటు, ఫుట్‌రాట్, న్యుమోనియా, చిటుకు, పీపీఆర్ వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. ఈ రోగాలకు పలు రకాల బ్యాక్టీరియాలు, వైరస్‌లు కారణమవుతుంటాయి. దీంతో వాటికి తీవ్రంగా జ్వరం రావడంతో పాటు శ్వాస పీల్చుకోకపోవటం, ఎగశ్వాస రావడం, ముక్కు నుంచి నీరు, చీమిడి కారడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలతో నీరసించి పోతాయి. కళ్లు ఎర్రబడటం, వీపు భాగం వంగి ఉండటం, తల, మెడ ముందుకు సాగినట్లు కనిపించడంతో పాటు ముక్కు రంధ్రాలు వెడల్పుగా అవుతుంటాయి. త్వరగా చికిత్స చేయించకపోతే ఊపిరితిత్తులు వాచి, వాటికి చీము పట్టే ప్రమాదం ఉంటుంది. దీంతో జీవాలు వారం నుంచి పది రోజుల వ్యవధిలో మత్యువాత పడే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.



జీవాలకు పీపీఆర్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది (ఫైల్)

**జాగ్రత్తలు తప్పనిసరి..**

వ్యాధుల నివారణకు జీవాల పెంపకందారులు, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. జీవాలకు గాలి, వెలుతురు సరిగ్గా వచ్చే విధంగా చూడాలి. వాతావరణం అనుకూలంగా లేనప్పుడు జీవాలను బయటకు వదల కూడదు. పాకలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి. పీపీఆర్ టీకా వేయిస్తే.. మూగజీవాలను రోగాల బారిన పడకుండా తప్పించవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

**చలికాలంలో అప్రమత్తంగా ఉండాలి..**



పశువులు చలి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. జీవాల విషయంలో ఎక్కువ శ్రద్ధ చూపాలి. పీపీఆర్ వ్యాధి సోకే ప్రమాదం ఉంది. ఈ వైరస్‌తో మేకలు, గొర్రెలు జ్వరంతో బాధపడుతూ.. నీరసంగా ఉంటాయి. మూతికి పుండ్లు, పెదవులు, నోటిలోపల పొక్కులు ఏర్పడి మేత తీసుకోవు. తద్వారా ఎక్కువ శాతం జీవాలు మృతి చెందే అవకాశం ఉంది. అప్రమత్తంగా ఉంటూ..ఎప్పటికప్పుడు పశువైద్యులను సంప్రదించాలి.

జి.నాగులు, పశువైద్యాధికారి, సుజాతనగర్

# సావిత్రీబాయి పూలేకు ఘన నివాళి

సూపర్‌బజార్(కొత్తగూడెం): సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్ శారద, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

**లక్ష్మీదేవిపల్లి గురుకులంలో..**

పాల్వంచరూరల్: మండలంలోని లక్ష్మీదేవిపల్లిలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో బుధవారం నిర్వహించిన సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమంలో డాక్టర్ సోమరాజుదొర, ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్.కృష్ణ, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జూలూరుపాడులో..**

జూలూరుపాడు: ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమంలో ఎస్కే చాంద్‌పాషా, పసుపులేటి పవన్, అభిలాష్, వంశీ, నవీన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

**ఇల్లెందులో..**

ఇల్లెందు/ఇల్లెందురూరల్: సింగరేణి స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో మరియమ్మ, నరసమ్మ, పద్మావతి, ధనలక్ష్మి, సురేశ్‌బాబు, సీతామహాలక్ష్మి, విష్ణుప్రియ, రవీందర్, వీరన్న, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మ, బిందుశ్రీ, శేఖర్, సరిత, సురేందర్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, సుజాత, యువకుమార్ తదితరులు పాల్గొన్నారు. మరో కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు బాదావత్ ప్రతాప్, రాయల శ్రీను, గోపీనాథ్, కాంతారావు, రాంప్రసాద్, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.



పాల్వంచరూరల్: గురుకుల కళాశాలలో..



జూలూరుపాడు: నివాళులర్పిస్తున్న నాయకులు



ఇల్లెందు: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



కొత్తగూడెంఅర్బన్: నినాదాలు చేస్తున్న నాయకులు